క్లుప్తంగా

ఆసుపత్రికి వెళ్లి పింఛను అందజేత



కృష్ణా జిల్లా పెద అవుటపల్లి వెళ్లి నూలు శేషగిరిరావుకు పింఛను అందిస్తున్న గ్రామ సంక్షేమ కార్యదర్శి శామ్యూల్

పెదపాడు: ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వ్యక్తి వద్దకు సచివాలయ ఉద్యోగి వెళ్లి పింఛను అందించారు. పెదఅవుటపల్లిలోని పిన్నమనేని సిద్ధార్థ ఆసుపత్రిలో పెదపాడు మండలం తోటగూడెంకు చెందిన నూలు శేషగిరిరావు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. తోటగూడెం గ్రామ సచివాలయ సంక్షేమ కార్యదర్శి పెనుమాల శామ్యూల్ రోగి పరిస్థితిని తెలుసుకుని ఆసుపత్రికి వెళ్లి బుధవారం పింఛను నగదును అందించారు. దీంతో లబ్ధిదారుడి కుటుంబ సభ్యులు ఎంతో సంతోషం వ్యక్తం చేశారు.

నేడు అడవికొలనులో గడపగడపకు మన ప్రభుత్వం

నిడమర్రు: ప్రజల వద్దకే వెళ్లి ప్రజల సమస్యలు తక్షణం పరిష్కరించేలా నిర్వహిస్తున్న గడప గడపకు మన ప్రభుత్వం గురువారం అడవికొలనులో సాయంత్రం 5 గంటల నుంచి నిర్వహిస్తున్నట్లు మండల కన్వీనర్ సంకు సత్య కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమం ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. వైసీపీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొవాలని కోరారు.

6న పెదవేగిలో ఆటల పోటీలు

పెదవేగి : ఈనెల 6న ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ఎస్‌జీఎఫ్ అండర్–19 జిల్లా జట్ల ఎంపిక జరుగుతుందని జిల్లా కార్యదర్శి కె జయరాజు తెలిపారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ పెదవేగి గురుకులంలో శుక్రవారం కుస్తీ, రగ్బీ పోటీలు బాలురు, బాలికలకు నిర్వహిస్తామని, త్రోబాల్, టెన్నికాయిట్ బాలురకు మాత్రమే నిర్వహిస్తామని ఆయన చెప్పారు. ఆసక్తి గల క్రీడాకారులు, క్రీడాకారిణులు ఉదయం 9 గంటలకు పెదవేగి సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలకు హాజరుకావాలని జయరాజు సూచించారు.

ఎన్నికల విధుల్లో అప్రమత్తంగా వ్యవహరించాలి



రాజకీయ పార్టీ నాయకులతో మాట్లాడుతున్న డిప్యూటీ కలెక్టర్ సత్యనారాయణ

దెందులూరు: స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ నియోజకవర్గ ఎన్నికల అధికారి సత్యనారాయణ బుధవారం దెందులూరు తహసీల్దార్ కార్యాలయంలో అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. కొవ్వలిలో డీఎల్ఓ ఓటు నమోదు, తొలగింపు ప్రక్రియలో కొందరి ఓట్లు తొలగిపోయాయన్నారు. అటువంటి వారికి ఈ నెల 26 నాటికి ఓటు హక్కు కల్పిస్తామన్నారు. ఎన్నికల విధులు నిర్వహణ సమయంలో ప్రతి ఉద్యోగి అప్రమత్తంగా వ్యవహరించాలని అన్నారు. సమావేశంలో ఇతర వైఎస్సార్ సీపీ జిల్లా కమిటీ సభ్యులు పోకల రాంబాబు, పార్టీ నాయకులు గారపాటి కొండయ్యచౌదరి, ఇప్పిలి వెంకటేశ్వరరావు, దెందులూరు, పెదపాడు తహసీల్దార్లు ఎన్వీ నాంచారయ్య, విజయ్‌కుమార్, డిప్యూటీ తహసీల్దార్లు ప్రియ, హరి ఉన్నారు.

గణపవరంలో నేడు ఉద్యోగ మేళా

గణపవరం: గణపవరం ప్రభుత్వ డిగ్రీ కాలేజిలో ఈనెల 6న గురువారం పేటీఎం, గణపవరం డిగ్రీ కాలేజి జవహర్ నాలెడ్జి సెంటర్ సంయుక్త ఆధ్వర్యంలో ఉద్యోగ మేళా నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ పి.నిర్మలకుమారి తెలిపారు. పేటీఎం సంస్థలో సేల్స్ ఎగ్జిక్యూటివ్ పోస్టులకు 26 ఏళ్లలోపు వయస్సుకలిగి, డిగ్రీ లేదా ఇంటర్ పాసైన పురుష అభ్యర్థులు అర్హులని, నెలసరి వేతనం రూ.16 వేలు, అలవెన్సులు రూ.6 వేలు చెల్లిస్తారని తెలిపారు. ఏలూరు, భీమవరం, తాడేపల్లిగూడెం, పాలకొల్లు, నర్సాపురంలో అభ్యర్థులు పనిచేయాల్సి ఉంటుందన్నారు. ఆసక్తిగల అభ్యర్థులు ఈనెల 6వతేదీ ఉదయం 10 గంటలకు గణపవరం డిగ్రీ కాలేజిలో నిర్వహించే ముఖాముఖి పరీక్షకు హాజరు కావాలని సూచించారు.

నేడు జాలిపూడిలో జగనన్న ఆరోగ్య సురక్ష

ఏలూరు రూరల్: ఏలూరు మండలం జాలిపూడి గ్రామంలో గురువారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో బి.ప్రణవి తెలిపారు. ఉదయం 9 గంటలకు ప్రారంభమయ్యే ఈ శిబిరంలో ప్రభుత్వ వైద్యులతో పాటు ప్రైవేటు ఆసుపత్రులకు చెందిన ప్రముఖ వైద్య నిపుణులు సైతం సేవలు అందిస్తారని వివరించారు. రోగులను పరీక్షించి ఉచితంగా మందులు అందజేస్తారని పేర్కొన్నారు.

ప్రజల సంపూర్ణ ఆరోగ్యం.. ఆరోగ్య సురక్ష లక్ష్యం

- ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి
- గ్రామాల్లో వైద్య శిబిరాలకు విశేష స్పందన



దెందులూరు: పోతునూరులో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడుతున్న ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి



గణపవరం: ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడుతున్న ఎమ్మెల్యే వాసుబాబు



పెదపాడు: కొత్తముప్పర్రులో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరంలో మాట్లాడుతున్న జెడ్పీ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ



భీమడోలు: రోగుల నుంచి వివరాలు అడిగి తెలుసుకుంటున్న ఏలూరు ఆర్డీవో ఎన్ఎస్‌కే ఖాజావలి



ఉంగుటూరు: రామచంద్రపురంలో వృద్ధురాలికి వైద్య పరీక్ష చేస్తున్న వైద్య నిపుణులు



నిడమర్రు: అడవికొలను వైద్యశిబిరంలో మందులు పంపిణీ చేస్తున్న జెడ్పీటీసీ కోడే కాశి

దెందులూరు: ప్రజలందరి సంపూర్ణ ఆరోగ్యం... జగనన్న ఆరోగ్య సురక్ష పథకం లక్ష్యమని ఇలాంటి బృహత్తర కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని వైఎస్సార్ సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి అన్నారు. బుధవారం ఎంపీపీ బొమ్మనబోయిన సుమలత, పోతునూరు సర్పంచ్ బోదుల స్వరూప్ ఆధ్వర్యంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి ప్రారంభించారు. పోతునూరు, లక్ష్మీపురం, కేదవరం, ఉండ్రాజవరం, దోసపాడు గ్రామాల నుంచి వచ్చిన ప్రజలకు 20 విభాగాల్లో వైద్యులు వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందించారు. ఈ కార్యక్రమంలో విజయవాడ కనకదుర్గమ్మ అలయ ట్రస్టు బోర్డు డైరెక్టర్ తొత్తడి వేదకుమారి, జెడ్పీటీసీ నిట్టా లీలానవకాంతం గంగరాజు, మండల పార్టీ అధ్యక్షుడు కామిరెడ్డి నాని, ఎంపీటీసీ సున్నా నరేష్, రేషన్ డీలర్ల జిల్లా అధ్యక్షుడు తలారి రామకృష్ణ, పార్టీ నాయకుల రమేష్, బుద్ధా అర్జున, బీశెట్టి నూకరాజు, బత్రాజు సత్యనారాయణ, తొత్తడి కృష్ణ అధికారులు ఉన్నారు.

ప్రజలకు మెరుగైన ఆరోగ్యం కోసమే పథకాలు

పెదపాడు: పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం చేపట్టినట్లు ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ తెలిపారు. పెదపాడు మండలంలోని కొత్తముప్పర్రులో బుధవారం ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. చైర్ పర్సన్ పద్మశ్రీ మాట్లాడుతూ ప్రజారోగ్యానికి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నారని చెప్పారు. ఎంపీపీ బత్తుల రత్నకుమారి, తాళ్లగూడెం సర్పంచ్ ఇల్లూరు బేబీ, కొత్తముప్పర్రు సర్పంచ్ కోట లలిత కుమారి, తహసీల్దార్ జీ విజయకుమార్ రాజు, ఎంపీటీసీ కర్రె అనీల్‌కుమార్, బీసీ సెల్ అధ్యక్షుడు ఘంటా ప్రసాదరావు, బత్తుల ఏసురాజు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష పథకం చరిత్రాత్మకం

గణపవరం: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం దేశ చరిత్రలోనే చారిత్రాత్మకమైనదని, ఈ కార్యక్రమంలో ప్రాణాంతక వ్యాధులకు కూడా ఉచిత వైద్యసేవలు పేదలకు అందుతాయని ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు అన్నారు. బుధవారం గణపవరం బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా వాసుబాబు మాట్లాడుతూ పేద ప్రజలందరికీ నాణ్యమైన వైద్యసేవలు ఉచితంగా అందించాలన్న ఏకైక లక్ష్యంతో సీఎం వైఎస్ జగన్ ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించారని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ పమ్మి లక్ష్మి, ఎంపీడీవో జ్యోతిర్మయి, సర్పంచ్ మూర అలంకారం, మండల ఉపాధ్యక్షురాలు సలాది రత్నకుమారి, వైద్యాధికారులు పులపర్తి సంతోష్, కిరణ్మయి, ఎంపీటీసీ సభ్యులు బత్తి సీతామహాలక్ష్మి, మండల వైఎస్సార్ సీసీ కన్వీనర్ దండు రాము వైఎస్సార్ సీపీ జిల్లా కార్యదర్శి నడింపల్లి సోమరాజు, నాయకులు మాదేటి సురేష్, రొంగల శ్రీను, మారిశెట్టి అబ్బులు, తెనాలి సునీల్, చనుమూరి శివ, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

వైద్య శిబిరానికి విశేష స్పందన

భీమడోలు: పేదలందరికీ ఆరోగ్య శ్రీ పథకం వరమని, ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకుని సంపూర్ణ ఆరోగ్యవంతులు కావాలని ఏలూరు ఆర్డీవో ఎన్ఎస్‌కే ఖాజావలి అన్నారు. భీమడోలులో బుధవారం సచివాలయం– 2 వద్ద జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి సర్పంచ్ పాము సునీతామాన్‌సింగ్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా మండల ప్రత్యేకాధికారి, ఏలూరు ఆర్డీవో ఏఎస్‌కే ఖాజావల్లి, ఎంపీపీ కనుమాల రామయ్య, జెడ్పీటీసీ తుమ్మగుంట భవానీ రంగ, మండల సర్పంచులు ఛాంబర్ అధ్యక్షురాలు పాము సునీతామాన్‌సింగ్ పాల్గొన్నారు. సచివాలయం పరిధిలోని సుమారు 400 మంది రోగులు ఈ శిబిరానికి తరలివచ్చారు. గైనిక్, జనరల్, ఆర్థోపెడిక్, చిన్నపిల్లల వైద్యులు రోగులను పరీక్షించి వారికి అవసరమైన వైద్య సేవలందించారు. రోగులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేసారు. వైద్య బృందం ఇంటింటికీ వెళ్లి వైద్య పరీక్షలు చేసి సుమారు 335 మంది రోగులకు కూపన్లు అందించగా మరికొంతమంది వైద్య శిబిరానికి వచ్చారు. స్పెషలిస్ట్ వైద్యులు రోగులను పరీక్షించి వైద్య సలహాలు, ఉచితంగా మందులు అందించారు. వృద్ధులకు కళ్లజోళ్లను పంపిణీ చేసారు. ఎంపీడీవో సీహెచ్ పద్మావతిదేవి, తహసిల్దార్ ఎం.ఇందిరాగాంధీ, ఎంఈవో ఈదుపల్లి శ్రీనివాసరావు, డిప్యూటీ తహసీల్దార్ షంషుద్దీన్, గ్రామ కార్యదర్శి ఎస్.ఠాగూర్, హెచ్ఎం బి.శ్రీనివాసరావు, ఏపీఎం సురేష్‌కుమార్ పాల్గొన్నారు.

వైద్యనిపుణులతో రోగులకు పరీక్షలు

ఉంగుటూరు: మండలంలోని నల్లమాడు పంచాయతీ రామచంద్రపురంలో బుధవారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో నల్లమాడు, రామచ్రంద్రపురం, పందిరెడ్డిగూడెం, గోపాలపురం గ్రామాల ప్రజలు 233 మంది హాజరై వైద్య పరీక్షలు చేయించుకున్నారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. చేబ్రోలు పీహెచ్‌సీ డాక్టర్లు వర్మ, శ్రావణరెడ్డి, వైద్యనిపుణులు డా.ఆల్‌బెర్టు, భవ్య, అనూష వైద్యసేవలు అందించారు. ఆయాగ్రామాల ప్రజాప్రతినిధులు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా జగన్ కృషి

నిడమర్రు: రాష్ట్ర ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించి ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌గా తీర్చి దిద్దేలా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం అమలు చేస్తున్నట్లు జెడ్పీటీసీ కోడే కాశి అన్నారు. బుధవారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరం అడవికొలను గ్రామ సచివాలయం–2 పరిధిలోని జెడ్పీ స్కూల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా 415 మందికి ఉచితంగా వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేసా రు. ఈ కార్యక్రమంలో తహసీల్దారు జీఎస్ఎల్ సాయిరాజు, వైస్ ఎంపీపీ సమయం వీరరాఘవులు, ఎంపీడీవో జి. విజయకుమారి, సర్పంచ్ వెంకటేశ్వరరావు, ఎంపీటీసీ మజ్జి శ్రీను, గ్రామ పార్టీ అధ్యక్షుడు పాపోలు సుబ్బారావు, వైసీపీ నేతలు నిమ్మల రమేష్ గుండుబోగుల చిన్ని, నిమ్మల సుబ్రహ్మణ్యం, అడబాల సత్యనారాయణ తదితరులున్నారు.

నేడు బావాయిపాలెం జెడ్పీ స్కూల్లో..

బావాయిపాలెం గ్రామ సచివాలయం పరిధిలోని జెడ్పీ స్కూల్లో గురువారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో జి. విజయకుమారి తెలిపారు.

పేదలకు ఉచితంగా వైద్య సేవలు

పెదవేగి : జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా పేద ప్రజలకు అన్ని రకాల వైద్య సేవలను ఉచితంగా అందిస్తున్నట్లు పెదవేగి ఎంపీపీ తాతా రమ్య అన్నారు. బుధవారం మండలంలోని న్యాయంపల్లిలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఎంపీడీవో జి ఆర్ మనోజ్, సర్పంచ్ తూముల అరుణకుమారి, నాయకులు బొబ్బూరి నాగేశ్వరరావు, చింతపల్లి సత్యనారాయణ, తూముల రాజు, రామారావు, వెల్లంకి ప్రసాద్, ఉమా, డాక్టర్లు మాధవి, కులకర్ణి, భాగ్యశ్రీ, ప్రత్యూష, గౌతమ్ యాదవ్ పాల్గొన్నారు.

ప్రతి పేద కుటుంబానికీ సొంతిల్లు సాకారమే లక్ష్యం



కొవ్వలిలో సీసీ రోడ్డును ప్రారంభించిన ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి, జెడ్పీ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ

పెదపాడు: ప్రతి పేద కుటుంబానికి సొంత ఇళ్లు నిర్మించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పని చేస్తున్నారని, అర్హత కలిగిన ప్రతీ కుటుంబానికీ ఇంటి స్థలం, నిర్మాణానికి రుణం అందిస్తామని జెడ్పీ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ తెలిపారు. పెదపాడు మండలంలోని వీరమ్మకుంటలో హౌసింగ్ అధికారులతో ఆమె గృహనిర్మాణంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులను సమస్యలడిగి తెలుసుకుని అధికారులతో మాట్లాడి వాటిని పరిష్కరించాలని సూచించారు. డీఈ రమాకాంత్, ఏఈ చైతన్య, స్థానిక సర్పంచ్ మరడాన చంటిబాబు, పెదపాడు సొసైటీ అధ్యక్షుడు అక్కినేని రాజశేఖర్, మాజీ సర్పంచ్ దాసరి పెదబాబు పాల్గొన్నారు.

రహదారుల అభివృద్ధిపై ప్రభుత్వం దృష్టి

దెందులూరు: ప్రజలకు ప్రయాణవసరాలు పూర్తిస్థాయిలో తీర్చేందుకు రహదారుల అభివృద్ధిపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించిందని ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి, జెడ్పీ చైర్‌పర్సన్ గంటా పద్మశ్రీ అన్నారు. బుధవారం కొవ్వలిలో కళింగపేటలో జిల్లా పరిషత్ నిధులు రూ. 1.20 కోట్లతో రోడ్డు నిర్మించనున్న సీసీ రోడ్డును ఎమ్మెల్యే, జెడ్పీచైర్‌పర్సన్ ప్రారంభించారు. జెడ్పీటీసీ నిట్టాలీలానవకాంతం గంగరాజు, పార్టీ మండల అధ్యక్షుడు కామిరెడ్డి నాని, దెందులూరు ఏఎంసీ వైస్ చైర్మన్ కాటి సుధాకర్, మండల వైస్ ఎంపీపీ గొల్ల నాగరాజు, సర్పంచ్ ఇంటేటి మధులత, సొసైటీ చైర్మన్ కొమ్మిన రాము, ఎంపీటీసీ గోరిపర్తి వరలక్ష్మి రంగారావు, గొల్ల వీరాస్వామి, నాయకులు, కార్యకర్తలున్నారు.

వేతనాలు పెంచాలని కార్మికుల ధర్నా



వంగూరులో గౌతమి ఫ్యాక్టరీ వద్ద ధర్నా నిర్వహిస్తున్న కార్మికులు

పెదవేగి : పెదవేగి మండలం వంగూరు పంచాయతీ పరిధిలోని గౌతమి ఆగ్రో ఎం.ఎస్ బయోటెక్ కంపెనీ కార్మికుల వేతనాలు పెంచాలని, ఈఎస్ఐ, పీఎఫ్ సక్రమంగా చెల్లించాలని, ఇతర సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఐ.ఎ ఫ్.టి.యు.ఆధ్వ ర్యంలో బుధవారం ర్యాలీ, ధర్నా నిర్వహించారు. ప్రధాన రహదారి నుంచి ఫ్యాక్టరీ గేటు వరకు ర్యాలీ, ధర్నా చేశారు. వేతనాలు వెంటనే పెంచాలని, ఈఎస్ఐ, పీఎఫ్ పాత బకాయిలు చెల్లించాలని, బోనస్ వెంటనే ఇవ్వాలని, ఇతర సమస్యలు పరిష్కరించాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఐ.ఎఫ్.టి.యు. అనుబంధ గౌతమి ఆగ్రో ఎమ్మెస్ బయోటిక్ ఇండస్ట్రీస్ వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షుడు యు. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఏప్రిల్1 నుంచి వేతనాలు పెంచాల్సి ఉండగా యాజమాన్యం ఇప్పటివరకు వేతనాలు పెంచకుండా తాత్సారం చేస్తున్నదని ఆరోపించారు. రోజుకు కేవలం రూ.300 మాత్రమే చెల్లిస్తున్నారని తెలిపారు. కనీసం రూ.వంద జీతం పెంచాలని డిమాండ్ చేస్తుంటే యాజమాన్యం కేవలం రూ. 25 పెంచడానికి మాత్రమే ముందుకు వచ్చిందని ఆరోపించారు. యాజమాన్యం స్పందించకుంటే సమ్మె చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఫ్యాక్టరీ యూనియన్ అధ్యక్షుడు వాడపల్లి పద్మ, యూనియన్ నాయకులు ఎ.ఆలీసమ్మ, బెజవాడ పద్మ, రాణి,ఎం.రంగమ్మ, అనసూయ, లక్ష్మి, కృప, లిల్లీ పుష్ప,మోతీ భవానీ,సావిత్రి, కోటేశ్వరరావు,శ్రీను , శంకర్,తదితరులు నాయకత్వం వహించారు. వందలాది మంది కార్మికులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణతో ఆరోగ్యకర సమాజం



భీమడోలులో మొక్కలు నాటుతున్న ఏలూరు ఆర్డీవో ఎన్ఎస్‌కే ఖాజావలి



కైకరం హైస్కూల్లో మొక్కలు నాటుతున్న ఎంపీపీ గంటా శ్రీలక్ష్మి,జెడ్పీటీసీ కొరిపల్లి జయలక్ష్మి

భీమడోలు: పర్యావరణ పరిరక్షణతో ఆరోగ్యకర సమాజం రూపొందుతుందని ఏలూరు ఆర్డీవో ఎన్ఎస్‌కే ఖాజావలి అన్నారు. భీమడోలు జెడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో బుధవారం పచ్చదనం పరిశుభ్రతలో భాగంగా ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి ఆయన మొక్కలు నాటారు. 50 మామిడి మొక్కలు నాటి వాటిని విద్యార్థులకు దత్తత ఇచ్చారు. వాటి సంరక్షణపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతి పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాల్లోని కిచెన్ గార్డెన్లలో మొక్కలు నాటుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పాము సునీతామాన్‌సింగ్, ఎంపీపీ కనుమాల రామయ్య, జెడ్పీటీసీ తుమ్మగుంట భవానీ రంగ, ఎంపీడీవో సీహెచ్ పద్మావతిదేవి, తహసిల్దార్ ఎం.ఇందిరాగాంధీ, ఏపీడీ సుధాకర్, ఎంఈవో ఈదుపల్లి శ్రీనివాసరావు, ఏపీఎం సురేష్; ఏపీవో పద్మ, హెచ్ఎం బి.శ్రీనివాసరావు, టీచర్ అనిల్‌కుమార్, ఉపాధి హామీ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

దెందులూరు: ప్రజలందరి ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం దూరదృష్టితో ప్రత్యేక ప్రణాళిక రూపొందించిందని గోపన్నపాలెం సర్పంచ్ కోటే నాగమల్లేశ్వరి కుమార్ అన్నారు. ప్రతి విద్యా సంస్థల్లోనూ, గ్రామాల్లోనూ, ప్రతి ఇంటి వద్ద మొక్కలు విధిగా నాటేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. బుధవారం గోపన్నపాలెం ఉన్నత పాఠశాల హెచ్ఎం డాక్టర్ ఎం.మనోహర్, వైఎస్సార్ టీఎఫ్ జిల్లా నాయకులు, తెలుగు ఉపాధ్యాయులు మాసగిరి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు ఏనుగు అంజలి ప్రసాద్, సువ్వా ప్రభుదాసు, పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు వీరంకి సత్యనారాయణ, మోర్ల సుబ్బారావు, గ్రామ కార్యదర్శి స్టానిష్‌బాబు ఉన్నారు.

మొక్కల సంరక్షణతో కాలుష్య నివారణ

ఉంగుటూరు: మొక్కలు నాటడం ద్వారా కాలుష్యం నివారించవచ్చునని జెడ్పీటీసీ కొరిపల్లి జయలక్ష్మి అన్నారు. బుధవారం కైకరం హైస్కూలు గ్రౌండులో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జెడ్పీటీసీ మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడుకోవాలన్నారు. ఎంపీపీ గంటా శ్రీలక్ష్మి మాట్లాడుతూ మొక్కలను మనం రక్షిస్తే అవి మనల్ని రక్షిస్తాయన్నారు. ప్రధానోపాధ్యాయులు జి ప్రసాదరావు మాట్లాడుతూ మొక్కలను రక్షించే బాధ్యత ఉపాధ్యాయులు, విద్యార్థులు తీసుకుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితీరాజ్ జిల్లా అధ్యక్షుడు పుప్పాల గోపి, బీసీ నాయకుడు కొరిపల్లి శ్రీను, మానవత చైర్మన్ గంజి రవికుమార్, విజిలెన్సు అండ్ ఫుడ్ కమిటీ సభ్యుడు కోనే సత్యనారాయణ, పేరెంట్స్ కమిటీ సభ్యుడు కె. శివనాగమణి, చిన్నం అనిల్ పాల్గొన్నారు. ఎన్‌సీసీ విద్యార్థులు మొక్కలను నాటారు.

పాఠశాలలో మొక్కలు నాటిన సర్పంచి

ఉంగుటూరు: ములగ, కరివేకు మొక్కలు నాటడం ద్వారా వచ్చిన ఉత్పత్తులను వినియోగించి మధ్యాహ్నం భోజనంలో విద్యార్థులకు వడ్డించాలని సర్పంచి నేదూరి అబ్బులు అన్నారు. ఉప్పాకపాడులో బుధవారం గ్రామ పాఠశాల కిచిన్ గార్డెన్‌లో ఉపాధ్యాయుడు అల్లుశ్రీను ఆధ్వర్యంలో సర్పంచి తదితరులు మొక్కలు నాటారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచరు సుబ్బలక్ష్మి, భవాని పాల్గొన్నారు.

సివిల్స్ కోచింగ్‌కు మానవత ఆర్థికసాయం

పెదపాడు: గ్రామీణ ప్రాంతాలకు చెందిన పేద విద్యార్థులు ఉన్నత స్థితికి చేరుకోవాలనే ధ్యేయంతో మానవత స్వచ్ఛంద సేవా సంస్థ కృషి చేస్తోందని రాష్ట్ర కన్వీనర్ మారుబోయిన కోటేశ్వరరావు తెలిపారు. బుధవారం పెదపాడు మండలంలోని అప్పనవీడులో పెదవేగి మండలంలోని బోగాపురం గ్రామానికి చెందిన నిరుపేద రైతు కుటుంబానికి చెందిన యాళ్ల సాయిదేవికి సివిల్స్ కోచింగ్ నిమిత్తం మానవత విద్యానిధి నుంచి రూ.25వేలు, మానవత అప్పనవీడు యూనిట్ నుంచి రూ.19వేలు, ఘంటా సత్యనారాయణ ఇందిరాదేవి దంపతులు రూ.5వేలు, జయలక్ష్మి రూ.1000 మొత్తం రూ.50వేలు ఆర్థిక సాయం బుధవారం అందించారు. ఈకార్యక్రమంలో మానవత అధ్యక్షుడు కూర్లెళ్ల సుబ్బాచారి, సెక్రటరీ కళ్లేపల్లి నారాయణరావు, కోశాధికారి వడ్డి రాజేశ్వరరావు, వేగిరెడ్డి సూర్యనారాయణ పాల్గొన్నారు.

భూ సర్వేకు ప్రజలు సహకరించాలి

ఉంగుటూరు: వందేళ్ల తరువాత నిర్వహించిన సర్వేలో తప్పులు లేని భూ రికార్డుల తయారీకి గ్రామ ప్రజలు, రైతులు సహకరించాలని ఉంగుటూరు తహసీల్దారు వెంకటరమణ అన్నారు. బుధవారం ఉంగుటూరు పంచాయతీ సామాజిక భవనంలో భూసర్వేపై అవగాహన సమావేశం నిర్వహించారు. బ్రిటిష్ కాలంలో తయారైన రికార్డు స్థానే ఇపుడు మారిన స్వరూపాల ప్రకారం తయారయ్యే భూ రికార్డులు దోష రహితంగా రూపొందించేందుకు అధికారులు, ప్రజలు, రైతులు సహకరించాలన్నారు. సర్వేకు ఉంగుటూరులో ఎంపికైనందున పొలాలు, స్థలాలు సర్వే చేస్తామని తహసీల్దారు వివరించారు. సర్పంచి బండారు సింధు అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో వీఆర్వో ఆర్‌వీ కిరణ్, ఉప సర్పంచి పాతూరి జగదీష్, మండల సర్వేయర్ శ్రీనివాస్, ఈవో గిరిధర్‌లు పాల్గొన్నారు

జగన్‌తోనే సుపరిపాలన సాధ్యం

- ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్య చౌదరి
- వంగూరులో గడపగడపకు మన ప్రభుత్వం



వంగూరులో ఓ వృద్ధురాలికి ప్రభుత్వ పథకాలు వివరిస్తున్న ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి

పెదవేగి : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సుపరిపాలన సాధ్యమని ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి పేర్కొన్నారు. బుధవారం రాత్రి వంగూరు పంచాయతీ పరిధిలోని లక్ష్మీపురంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికీ వెళ్లి వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆయా కుటుంబాలకు చేకూరిన లబ్ధిని వివరించారు. పేదలందరికీ మంచి చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఆశీర్వదించాలని కోరారు. ముందుగా స్థానిక దళితవాడలో ప్రజావసరాల నిమిత్తం ఏర్పాటుచేసిన బోరును ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా అబ్బయ్య చౌదరి గ్రామస్తులను సమస్యలు అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి అధికారులకు ఆదేశాలిచ్చారు. సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయన్నారు. వచ్చే ఎన్నికల్లో తిరిగి వైఎస్సార్‌సీపీకి పట్టం కట్టాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ పెనుమాల విజయ్‌బాబు, ఎంపీపీ తాతా రమ్య, వైఎస్సార్ సీపీ మండల పార్టీ అధ్యక్షుడు జానంపేట బాబు, సచివాలయాల మండల కన్వీనర్ కేశన సతీష్, సర్పంచ్ చీలి రూతుజోసెఫ్, ఎంపీటీసీ సభ్యురాలు గొంగటి మరియమ్మప్రేమ్ చంద్, ఉపసర్పంచ్ జలగం రామ్మోహనరావు, స్థానిక నాయకులు పానుగంటి అశోక్‌బాబు, పానుగంటి నాని, గోపిశెట్టి రాటాలు సత్యనారాయణ, కొట్టే సీతయ్య, పచ్చా విజయ శంకర్, బొల్లు శ్రీహరి, తహసీల్దార్ ఎన్ నాగరాజు, ఎంపీడీఓ జి రాజ్‌మనోజ్, ఇతర నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

సీఎం జగన్ పాలనలోనే గ్రామాల అభివృద్ధి

ఏలూరు రూరల్: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పాలనలోనే గ్రామాలు అభివృద్ధి చెందాయని ఏలూరు మండలం కోటేశ్వరదుర్గాపురం సర్పంచ్ వర్రీ లక్ష్మీదుర్గ అన్నారు. గ్రామంలో రూ.55 లక్షలతో చేపట్టే సీసీ రోడ్డు నిర్మాణ పనులకు బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వైఎస్సార్ సీపీ గ్రామ నాయకుడు వర్రీ నారాయణ మాట్లాడుతూ గత ప్రభుత్వం ఎన్నడూ గ్రామాలకు కోట్ల రూపాయల నిధులను విడుదల చేసిన దాఖలాలు లేవన్నారు. దెందులూరు ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్య చౌదరి కృషితో గ్రామానికి సచివాలయం, విలేజ్ క్లినిక్, పాల కేంద్రం మంజూరైనట్లు తెలిపారు. నాడు నేడు పథకం నిధులతో పాఠశాల అభివృద్ధి చెందిందన్నారు. ఎంపీపీ పెన్మెత్స శ్రీనివాసరాజు సహకారంతో మండల పరిషత్ నిధులు ఖర్చుచేసి మాధవాపురం గ్రామానికి గ్రావెల్ రోడ్లు వేసినట్లు చెప్పారు. గడిచిన మూడేళ్ల పంచాయతీ పాలనలో అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించామని వైఎస్సార్ సీపీ నాయకుడు బాలకృష్ణ తెలిపారు.